నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
12
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
4 డిసెంబర్ 2024
పేజీలు 12

**మనోహర్ జోషి**
మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్ మనోహర్ జోషి మరణించారు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు.

**పీటర్ హిగ్స్**
హిగ్స్ బోసాన్ కణాన్ని గుర్తించిన బ్రిటిష్ భౌతిక శాస్త్రవేత్త పీటర్ హిగ్స్ మరణించారు. 2013లో ఆయన నోబెల్ పొందారు.

## వార్తల్లో వ్యక్తులు

**గోపి తోటకూర**
- అంతరిక్ష పర్యాటకుడు. ఈ ఘనతను దక్కించుకున్న తొలి భారతీయుడు. బ్లూ ఆరిజిన్‌కు చెందిన ఎన్ఎస్-25 మిషన్ ద్వారా అంతరిక్షాన్ని చుట్టి వచ్చారు.



**చిరంజీవి**
- 46 సంవత్సరాల సుదీర్ఘ కెరీర్‌లో 537 పాటల్లో 24000 స్టెప్పులు వేసి అలరించినందుకు ప్రముఖ నటుడు చిరంజీవి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు. అలాగే ఈ సంవత్సరం ఏఎన్ఆర్ అవార్డ్ కూడా అందుకున్నారు.

**నరేంద్ర మోదీ**
- నవంబర్ 21న గయానా పార్లమెంట్‌లో ప్రసంగించారు. దీంతో ఇప్పటి వరకు వివిధ దేశాలకు చెందిన 14 పార్లమెంట్లలో ప్రసంగించారు. మన్మోహన్ సింగ్ ఏడు శాసన వ్యవస్థల్లో ప్రసంగించారు. అలాగే ఇండియా టుడే వెలువరించిన భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావశీలుర జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అతి ఎక్కువ మంది అనుసరించే వాళ్లను కలిగి ఉన్న వ్యక్తిగా మోదీ నిలిచారు. అలాగే న్యూస్ వీక్ మ్యాగజైన్‌పై మోదీ చిత్రాన్ని ప్రచురించారు. ఇందిరాగాంధీ తర్వాత ఒక భారత ప్రధాని ముఖచిత్రంగా రావడం ఇదే ప్రథమం.

**శక్తికాంత దాస్**
- ఆర్‌బీఐ 25వ గవర్నర్. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ప్రకటించే 2024 సెంట్రల్ బ్యాంక్ రిపోర్ట్‌లో వరుసగా రెండోసారి ఏ+ విభాగాన్ని పొందారు. ద్రవ్యోల్బణ కట్టడిలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని పేర్కొన్నారు.

**అనితా రాయ్**
- కామన్వెల్త్ ఇంటర్నేషనల్ క్లాసిక్ బెంచ్ ప్రెస్ కాంపిటీషన్-2024లో బంగారు పతకాన్ని సాధించారు. ఈ ఘనతను దక్కించుకున్న తొలి ఐపీఎస్ అధికారి ఆమె. పుదుచ్చేరిలో సీనియర్ సూపరింటెండెంట్ పోలీస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

**బిల్కిస్ మిర్**
- పారిస్ ఒలింపిక్స్‌లో జ్యూరీ సభ్యురాలిగా ఉన్నారు. ఈ ఘనతను దక్కించుకున్న భారత తొలి మహిళ ఆమె. జమ్ము కశ్మీర్ రాష్ట్రానికి చెందిన వారు.

**అనుకతిర్ సూర్య**
- ఐఆర్ఎస్ అధికారి. భారత సివిల్ సర్వీసెస్ చరిత్రలో లింగ మార్పిడి చేసుకున్న తొలి వ్యక్తి. మహిళగా ఉండి ప్రస్తుతం పురుషుడిగా మారాడు.

**జసింత కల్యాణ్**
- భారత క్రికెట్ చరిత్రలో పిచ్ క్యూరేటర్‌గా నియమితులైన మహిళ.

**బజరంగ్ పునియా**
- నమూనాలు ఇవ్వడానికి నిరాకరించడంతో బజరంగ్ పునియాను నాడా నాలుగు సంవత్సరాలు సస్పెండ్ చేసింది.

**పర్వతనేని హరీశ్**
- ఐక్యరాజ్య సమితి శాశ్వత సభ్యుడిగా భారత్ తరఫున పర్వతనేని హరీశ్ నియమితులయ్యారు.

**గీతా సబర్వాల్**
- ఇండొనేషియాలో ఐక్యరాజ్య సమితి రెసిడెంట్ కో ఆర్డినేటర్‌గా గీతా సబర్వాల్ నియమితులయ్యారు.

**కమల్ కిశోర్**
- యునైటెడ్ నేషన్స్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్‌కు అసిస్టెంట్ సెక్రటరీ జనరల్‌గా భారత్‌కు చెందిన కమల్ కిశోర్ నియమితులయ్యారు.

**వాల్డేసీ ఉరుక్విజా**
- ఫ్రాన్స్‌లోని లియాన్ కేంద్రంగా పనిచేసే ఇంటర్‌పోల్‌కు కొత్త సెక్రటరీ జనరల్‌గా బ్రెజిల్‌కు చెందిన వాల్డేసీ ఉరుక్విజా ఎన్నికయ్యారు.

**శిర్లే ఆయోర్కర్**
- కామన్వెల్త్ కూటమికి సెక్రటరీ జనరల్‌గా ఘనా దేశానికి చెందిన శిర్లే ఆయోర్కర్ బొచ్‌వే నియమితులయ్యారు.

**రణధీర్ సింగ్**
- ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఏషియాకు అధ్యక్షుడిగా రణ్‌ధీర్ సింగ్ ఎన్నికయ్యారు.

**గీతా బాత్రా**
- ప్రపంచ బ్యాంక్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీకి స్వతంత్ర మూల్యాంకన అధికారిగా భారత్‌కు చెందిన గీతా బాత్రా నియమితులయ్యారు.

**సంజయ్ మూర్తి**
- భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సంజయ్ మూర్తి నియమితులయ్యారు. ఆయన ఈ పదవిని చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 148 ప్రకారం భారత రాష్ట్రపతి కాగ్‌ను నియమిస్తారు.



**అరవింద్ పనగారియా**
- 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా అరవింద్ పనగారియా నియమితులయ్యారు. ఆయన నీతి ఆయోగ్ తొలి వైస్ చైర్మన్‌గా పనిచేశారు. ఈ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా, అన్నీ జార్జ్ మాథ్యూ, మనోజ్ పండా, సౌమ్య కాంతి ఘోష్. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఆర్థిక సంఘం చైర్మన్, సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు.

**ప్రీతి సూదన్**
- యూపీఎస్సీ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. అంతకు ముందు ఈ పదవిలో ఉన్న మనోజ్ సోని రాజీనామా చేశారు.

**సుధామూర్తి**
- రాజ్యసభకు సుధామూర్తిని రాష్ట్రపతి నామినేట్ చేశారు. సామాజిక సేవ విభాగంలో ఆమె నామినేట్ అయ్యారు.

**సత్నాం సింగ్ సంధు**
- రాజ్యసభకు సత్నాం సింధును రాష్ట్రపతి నామినేట్ చేశారు.

**కిశోర్ మక్వానా**
- జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్‌కు చైర్మన్‌గా కిశోర్ మక్వానా నియమితులయ్యారు.

**టీవీ సోమనాథన్**
- క్యాబినెట్ సెక్రటరీగా నియమితులయ్యారు.

**గోవింద్ మోహన్**
- నూతన హోం శాఖ కార్యదర్శి

**రాజేశ్ కుమార్ సింగ్**
- భారత రక్షణ శాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు.

**రాకేశ్ రంజన్**
- స్టాఫ్ సెలక్షన్ కమిషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

**ప్రవీణ్ వశిష్ఠ**
- హోం శాఖలో స్పెషల్ సెక్రటరీగా నియమితులయ్యారు.

**విజయ రహత్కర్**
- జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

**సతీష్ కుమార్**
- రైల్వే బోర్డ్ చైర్మన్, సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు.

**అతుల్ కుమార్ చౌదరి**
- ట్రాయ్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

**పరమేశ్**
- భారత తీర రక్షణ దళానికి డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

**ఆర్తి సరిన్**
- సైనిక బలగాల వైద్య సేవల ఆస్పత్రికి డైరెక్టర్ జనరల్‌గా ఆర్తి సరిన్ నియమితులయ్యారు. ఈ పదవిని చేపట్టిన తొలి మహిళ.

**అమృత్ మోహన్**
- సశస్త్ర సీమా బల్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు.

**వికాస్ లఖేరా**
- అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు.

**శ్రీనివాసన్**
- నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

**రాజ్‌విందర్ సింగ్ బట్టి**
- సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు.

**దల్జిత్ సింగ్ చౌదరి**
- సరిహద్దు భద్రతా దళానికి సారథ్యం వహిస్తున్నారు.

**హర్షవర్ధన్ అగర్వాల్**
- ఫిక్కీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

**అభ్యుదయ్ జిందాల్**
- ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

**సంజయ్ నాయర్**
- అసోచామ్ అధ్యక్షుడిగా ఏప్రిల్‌లో నియమితులయ్యారు.

**మను బాకర్**
- నౌక, జలమార్గాలు, పోర్ట్‌ల మంత్రిత్వ శాఖకు రాయబారిగా ఎంపికయ్యారు.


## అవార్డులు

**భారత రత్న**
- ఈ ఏడాది ఐదు మందికి భారత రత్న ప్రకటించారు. పీవీ నరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్, చరణ్ సింగ్, కర్పూరి ఠాకూర్, ఎల్‌కే అద్వానీ

## నోబెల్

**వైద్యం-శరీర ధర్మ శాస్త్రం**
- అమెరికాకు చెందిన విక్టర్ అంబ్రోస్, గ్యారీ రువ్‌కున్‌లకు నోబెల్ అవార్డ్ దక్కింది. సూక్ష్మ ఆర్ఎన్ఏ ఆవిష్కరణతో పాటు జన్యు నియంత్రణలో పాత్రను వివరించి నోబెల్ గెలుచుకున్నారు.

**భౌతిక శాస్త్రం**
- న్యూరాల్ నెట్‌వర్క్ అభివృద్ధికి పరిశోధన చేసిన హాప్ ఫీల్డ్, జియో ఫ్రే హింటన్‌లకు ఫిజిక్స్‌లో నోబెల్ దక్కింది.




**రసాయన శాస్త్రం**
- ప్రొటీన్ డిజైన్లకు సంబంధించి పరిశోధన చేసినందుకు డేవిడ్ బేకర్, హసబిస్, జంపర్‌లకు కెమిస్ట్రీలో నోబెల్ లభించింది.




**సాహిత్యం**
- దక్షిణ కొరియా రచయిత్రి హన్‌కాంగ్‌కు సాహిత్యంలో నోబెల్ దక్కింది.

**శాంతి**
- జపాన్‌కు చెందిన నిహన్ హిడెన్ క్యో సంస్థకు నోబెల్ శాంతి దక్కింది. అణ్వాయుధ రహిత సమాజం ఏర్పాటు కోసం ఆ సంస్థ కృషి చేస్తుంది.

**అర్థ శాస్త్రం**
- ఆర్థిక అసమానతలకు కారణాలపై పరిశోధన చేసిన డ్యారన్ డారెన్ అసిమోగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ రాబిన్సన్‌లకు ఎకనామిక్స్‌లో నోబెల్ లభించింది.

**మెగసెసే అవార్డ్**
- కర్మ పుంట్‌షో- భూటాన్‌కు చెందినవాడు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాడు.
- మియజాకి- జపాన్ యానిమేటర్.
- గుయేన్ గోక్ పువోంగ్- వియత్నాంకు చెందినవాడు. రసాయన ఆయుధాలకు వ్యతిరేకంగా పోరాడారు.

**పద్మ అవార్డులు**
- 2024లో మొత్తం 132 మందికి పద్మ అవార్డులు దక్కాయి. ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మశ్రీ లభించింది.

**పద్మ విభూషణ్**
- వెంకయ్య నాయుడు- మాజీ ఉప రాష్ట్రపతి, ప్రజా వ్యవహారాల విభాగంలో పొందారు
- బిందేశ్వర్ పాఠక్- సామాజిక సేవలో అవార్డ్ దక్కించుకున్నారు. బీహార్‌కు చెందిన వారు
- చిరంజీవి- కళల విభాగంలో ఆంధ్రప్రదేశ్ నుంచి పొందారు.
- వైజయంతి మాల, పద్మా సుబ్రమణ్యం- ఇద్దరూ కూడా కళల విభాగంలో తమిళనాడు నుంచి పొందారు.

**తెలంగాణ నుంచి పద్మశ్రీ పొందినవారు**
- గడ్డం సమ్మయ్య- యక్షగాన కళాకారుడు
- కేతావత్ సోమ్‌లాల్- సాహిత్యం, విద్య
- కూరెళ్ల విఠలాచార్య- తెలుగు కవి. వివిధ గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు.
- దాసరి కొండప్ప- బుర్ర వీణ నిపుణుడు
- వేలు ఆనంద చారి- శిల్పకారుడు

**జాతీయ జల అవార్డులు**
- ఉత్తమ రాష్ట్రాలు- ఒడిశా (1), ఉత్తర ప్రదేశ్ (2), గుజరాత్, పుదుచ్చేరి (3)

**వేర్వేరు జోన్లు - అగ్రస్థానంలో జిల్లాలు**
- దక్షిణ జోన్- విశాఖపట్నం
- ఈశాన్య జోన్- ధలాయ్ (త్రిపుర)
- ఉత్తర జోన్- బండ (యూపీ), గండెర్‌బాల్ (జమ్మూ-కశ్మీర్)
- పశ్చిమ జోన్- ఇండోర్ (మధ్య ప్రదేశ్)
- తూర్పు జోన్- బలంగీర్ (ఒడిశా)
- ఉత్తమ గ్రామ పంచాయతీ- పుల్లంపర (కేరళలోని తిరువనంతపురం)
- ఉత్తమ పట్టణ స్థానిక సంస్థ- సూరత్, గుజరాత్

**విజ్ఞాన్ అవార్డులు**
- విజ్ఞాన్ రత్న- పద్మనాభన్
- విజ్ఞాన్ టీం- చంద్రయాన్-3 బృందం
- విజ్ఞాన్ శ్రీ- అన్నపూర్ణి సుబ్రమణియమ్, జయంత్ బాల్‌చంద్ర, నాబకుమార్ మొండల్
- విజ్ఞాన్ యువ- వివేక్ పొల్‌శెట్టివర్, ఊర్వసి సింహా, రాక్సీ మాథ్యూ కోల్

**ఇతర అవార్డులు**
- **సోమ్‌నాథ్-** ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్‌కు వరల్డ్ స్పేస్ అవార్డ్‌ను అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ ఇచ్చింది. అలాగే సంబియార్ అవార్డ్‌ను కూడా పొందారు.
- **మిథున్ చక్రవర్తి-** దేశంలో అత్యున్నత సినీ పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును పశ్చిమ బెంగాల్‌కు చెందిన మిథున్ చక్రవర్తికి ఇచ్చారు.
- **అమితాబ్ బచ్చన్-** రణదీప్ హుడా- లతా దీనానాథ్ మంగేష్కర్ అవార్డు దక్కింది.
- **పావులూరి సుబ్బారావు-** ఏరోనాటికల్ సొసైటీ ఇచ్చే ఆర్యభట్ట అవార్డును ప్రకటించారు.
- **దారాసింగ్ ఖురానా-** మహాత్మాగాంధీ లీడర్‌షిప్ అవార్డును పొందారు.
- **సమంత హార్వే-** బ్రిటన్‌కు చెందిన సమంత హార్వే 2024 బుకర్ ప్రైజ్‌ను పొందారు. ఆర్బిటాల్ అనే పుస్తకాన్ని రచించినందుకు ఈ అవార్డును గెలుచుకున్నారు.
- **డేనియల్ బరెన్‌బోయిమ్-** ఇందిరాగాంధీ ప్రైజ్ ఫర్ పీస్, డిజార్మమెంట్ అండ్ డెవలప్‌మెంట్-2023 అవార్డును పొందారు.
- **రస్కిన్ బాండ్-** సాహిత్య అకాడమీ ఫెలోషిప్‌ను అదుకున్నారు.
- **రిట్జ్‌కర్ ఆర్కిటెక్చర్ ప్రైజ్-** జపాన్‌కు చెందిన ఆర్కిటెక్చర్ రికెన్ యమమొటో అందుకున్నారు.
- **ప్రభా వర్మ-** 33వ సరస్వతి సమ్మాన్ అవార్డును గెలుచుకున్నారు.
- **మారియా కొరినా మచాడో-** వెనెజులా ప్రతిపక్ష నేత కొరినా మచాడోకు యూరోపియన్ పార్లమెంట్ ఇచ్చే యూరోపియన్ సాక్రోవ్ ప్రైజ్ దక్కింది.

## మృతులు



**రతన్ టాటా**
- టాటా సంస్థలకు సారథ్యం వహించిన రతన్ టాటా అక్టోబర్ 9న మరణించారు. 1937, డిసెంబర్ 28న జన్మించారు. 1991 నుంచి 2012 వరకు టాటా సంస్థకు సారథ్యం వహించారు. 2000లో పద్మభూషణ్, 2008లో పద్మ విభూషణ్ పొందారు.

**బిబేక్ దేబ్రాయ్**
- ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్, ప్రముఖ ఆర్థికవేత్త బిబేక్ దేబ్రాయ్ మరణించారు.

**వేణుగోపాల్**
- ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ అక్టోబర్ 8న మరణించారు.

**సీతారాం ఏచూరి**
- సీపీఐ (ఎం) జనరల్ సెక్రటరీ సీతారాం ఏచూరి మరణించారు. రాజ్యసభ సభ్యుడిగా కొంత కాలం సేవలందించారు.

**రామ్ నారాయణ్ అగర్వాల్**
- భారత క్షిపణి కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన రామ్ నారాయణ్ అగర్వాల్ మరణించారు. ఆయన్ను అగ్ని క్షిపణుల పితగా పిలుస్తారు.

మిగతా ఇయర్ రౌండప్
మెయిన్ నేటి నిపుణ ఈ పేపర్‌లో...